



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

బుధవారం 03 సెప్టెంబర్ 2025

## కర్షకుని కష్టం

# కడతేరేది ఎన్నడో!




**చేగుంట ::మేజర్ న్యూస్**

పది రోజులుగా కర్షకుడు అనునిత్యం పడుతున్న యూరియా కష్టం ఎప్పుడు తీరుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం కూడా రైతులు తెల్లవారుజామున రెండు గంటలకి మండల ప్రాంగణంలోని రైతు వేదిక వద్దకు చేరుకొని ఉదయం వరకు వరుస కట్టి అక్కడే కునుకు తీయడం పంట రక్షణ కోసం వారు పడుతున్న బాధ వర్ణనాతీతమని చెప్పొచ్చు. పంట ఎదుగుదల కోసం యూరియా అవసరమైన కాలంలో పంటకు వేస్తేనే ఫలితం ఉంటుందన్న ఉద్దేశంతో రైతులు నిత్యం యూరియా వస్తుందేమోనని మండల గ్రామాల నుండి చేగుంటకు



మిగతా 2 లో..

## గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

6 లో..

## శుద్ధికి నోచుకోని వాటర్ ట్యాంక్

## రూ.500 కోట్లతో సంగారెడ్డి మహబూబ్‌సాగర్

# చెరువు సుందరీకరణ

జిల్లా కలెక్టర్.పి ప్రావిణ్య
సుందరీకరణ పనులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన హెచ్ఎండిఏ అధికారులు.
ఏడాదిలోపు పనులు పూర్తిచేయాలని నిర్ణయం.
మహబూబ్ సాగర్ సుందరీకరణ పనులకు త్వరలో ముఖ్యమంత్రితో శంకుస్థాపన: నిర్మల జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్.



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు సుందరి కరణ పనులను 500 కోట్లతో చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టర్ ఛాంబర్ లో టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, లతో కలిసి మహబూబ్ సాగర్ చెరువు సుందరీకరణ పనులపై హెచ్ఎండిఏ, మున్సిపల్ నీటిపారుదల శాఖ, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ సాగర్ చెరువులో చేపట్టబోయే సుందరీకరణ పనులకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ హెచ్ఎండిఏ అధికారులు ప్రదర్శించారు. రూ . 500 కోట్లతో మెహబూబ్ సాగర్ చెరువును అభివృద్ధి చేసేందుకు ప్రాజెక్టును రూపకల్పన చేసినట్లు కలెక్టర్కు హెచ్ఎండి అధికారులు వివరించారు. సుందరీకరణలో భాగంగా మహబూబ్ సాగర్ చెరువు మధ్యలో భారీ శివుడి విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలో నుండి వచ్చే డ్రైనేజీ వాటర్

మిగతా 2 లో..

## భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను

# పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చేగుంట ::మేజర్ న్యూస్::**

గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల చేగుంట మండలంలో తీవ్రంగా నష్టపోయిన గ్రామాలలో ని ప్రదేశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం పరిశీలించారు. మండలంలోని అనంతసాగర్ గ్రామంలో పూర్తిగా దెబ్బ తిన్న ఇండ్లను పరిశీలించారు.ఇబ్రహీంపూర్ గ్రామంలో దెబ్బతిన్న రోడ్డులకు జరుగుతున్న తాత్కాలిక మరమ్మతు పనులను పరిశీలించి,సూచనలు చేశారు.వరదల వల్ల దెబ్బతిన్న పంటలలో తిష్ట వేసిన ఇసుక మెటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రోజు మాట్లాడుతూ

మిగతా 2 లో..

## అక్రమ నిర్మాణాలపై

# అధికారుల అలసత్వం

అనుమతులకు మించి నిర్మాణాలు
నోటీసులు ఇచ్చినా పట్టించుకోని నిర్మాణదారులు
పెద్దలకు ఒక నిబంధన పేదలకు మరో నిబంధన?





2 లో..

## రూ.500 కోట్లతో సంగారెడ్డి మహబూబ్‌సాగర్

# చెరువు సుందరీకరణ



(మొదటి పేజీ తరువాయి..)

నేరుగా మహబూబ్ సాగర్ చెరువులోకి కలవకుండా రానున్న 25 సంవత్సరాలకు సరిపోయేలా 23.5 %ఎశ్రీ.ం% ట్రీట్మెంట్ ప్లాంట్ ను ఏర్పాటు చేసేలా డిజైన్ సిద్ధం చేసినట్లు కలెక్టర్కు హెచ్ఎండి అధికారులు వివరించారు. భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు .మహబూబ్ సాగర్ చెరువు నీటి నాణ్యతను పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు .మహబూబ్ సాగర్ చెరువును టూరిజం, రిక్రియేషన్ సెంటర్ గా తీర్చిదిద్దాలన్నారు. హైవే నుండి ఐఐటి పక్కనుండి మహబూబ్ సాగర్ చెరువు వరకు 100 ఫీట్ల లింక్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు కలెక్టర్కు నిర్మలా జగ్గారెడ్డి వివరించారు. ప్రాజెక్టు రెండో దశలో 265 కోట్లతో డిసిల్టింగ్ చేసేలా ప్రణాళిక ఉందని హెచ్ఎండి అధికారులు తెలిపారు. చెరువు మధ్యలో ఉన్న సోమేశ్వరాలయం ను అభివృద్ధి చేయనున్నట్లు మెహబూబ్ సాగర్ కట్ట వెడల్పు సైక్లింగ్ ట్రాక్ రెండు లైన్ల బిటి రోడ్డు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. చెరువు మధ్యలో రూ.20 కోట్లతో భారీ శివుడి విగ్రహం ఏర్పాటు కట్ట నుండి విగ్రహం వరకు కేబుల్ బ్రిడ్జి ఏర్పాటు చేయనున్నట్లు చెరువు మధ్యలో వాచ్ టవర్ ను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. మహబూబ్ సాగర్ చెరువు సమీపంలో ఉన్న సంగమేశ్వర ఆలయం ను రూ.9 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. సుందరీకరణలో భాగంగా రెండో దశ పనులలో చెరువులో ఐలాండ్ లు, వాటర్ థీమ్ పార్క్, బోటింగ్ డెక్ ల ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు. రూ.9 కోట్ల తో బతుకమ్మ ఘాట్, చిల్డ్రన్ ప్లే ఏరియా ఏర్పాటుకు ప్రాజెక్టులు రూపకల్పన చేసినట్టు అధికారులు వివరించారు. వికలాంగులు వయోవృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు ఉండేలా చూడాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. త్వరలో ముఖ్యమంత్రితో మహబూబ్ సాగర్ సుందరీకరణ పనులకు శంకుస్థాపన: నిర్మల జగ్గారెడ్డి, టీ జి ఐ సి చైర్మన్. రూ .500 కోట్లతో చేపట్టబోయే మహబూబ్ సాగర్ చెరువు సుందరీకరణ పనులకు త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ం - మహబూబ్ సాగర్ చెరువు అభివృద్ధి కోసం లాండ్ ఆక్విజేషన్ కోసం రైతుల నుండి భూమిని తీసుకునే సమయంలో ప్రైవేట్ మార్కెట్ రేట్ ను పరిగణలోకి తీసుకొని ప్రతి పనులు సిద్ధం చేయాలని సంగారెడ్డి ఆర్డీవోకు సూచించారు. సమీక్ష అనంతరం కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి సాగర్ చెరువును టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి లు మహబూబ్ సాగర్ చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా కట్టపై తిరుగుతూ కలెక్టర్ కు గతంలో తాను చేసిన అభివృద్ధి పనులను జగ్గారెడ్డి వివరించారు గతంలో నిధులు లేకుంటే తన సొంత నిధులు 50 లక్షల రూపాయలతో మున్సిపల్ డ్రైనేజీ వాటర్ కలవకుండా సోమేశ్వర ఆలయం చేరుకునేలా రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు కలెక్టర్కు జగ్గారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు ,ప్రజాప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను

# పరిశీలించిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

భారీ వర్షాల వల్ల జిల్లాలో అపార నష్టం జరిగిందని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నష్టాలను అంచనా వేయడం జరుగుతుందని అన్నారు. హవేలీఘన్పూర్, శంకరంపేట, రామాయంపేట, చేగుంట మండలాల్లో కురిసిన వర్షం వల్ల కల్వర్టులు, కాజు వేలు,రోడ్లు కోతలకు గురయ్యాయని ఆయన వివరించారు. వాటికి తాత్కాలిక మరమ్మతులు కొనసాగుతున్న యని అన్నారు. జిల్లాలో 1000 ఇండ్ల వరకు దెబ్బ తిన్నాయని,వాటికి నష్టపరిహారాన్ని చెల్లిస్తామన్నారు. సెప్టెంబర్ నెలలో కూడా భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ తెల్పడం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు రీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్న పరిసరాల పరిశుభ్రతను పాటించి రోగాల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. జిల్లాలో వారం రోజులపాటు ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీల కార్యదర్శిలు,ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఇంటింటికీ తిరిగి జ్వరాల సర్వే నిర్వహించి, తగు జాగ్రత్తలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట తహసీల్దార్ శ్రీకాంత్, పంచాయతీరాజ్,హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.



## కర్షకుని కష్టం కడతేరేది ఎన్నడో !

(మొదటి పేజీ తరువాయి..)

యూరియా లభిస్తోంది. దొరికిన యూరియా బస్తాలతో మధ్యాహ్నం వేళ స్వగ్రామాలకు చేరుకుంటున్నరు. వేసిన పంటలకు ఏ సమయంలో యూరియా అవసరమవుతుందో ఆ కాలానికి సరైన మోతాదులో యూరియా తెప్పించడంలో ప్రభుత్వం, అధికారులు విఫలమయ్యారని రైతులు ఆరోపిస్తున్నారు. ఒక్క లారీ బస్తాలు వస్తే వందలాది మంది వరుస కడితే అందరికీ లభిస్తుందో తెలియని అయోమయంలో కొంతమంది నిత్యం వస్తున్న తమకు మాత్రమే యూరియా అందడం లేదన్న ఆవేదనతో వరుసలోకి దూరి గొడవకు దిగుతున్నారు. మంగళవారం రైతులు ఇదేవిధంగా గొడవ చేస్తుంటే చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి తన సిబ్బందితో వచ్చి రైతులకు చాలా సేపు నచ్చ చెప్పాల్సి వచ్చింది. చివరికి మధ్యలో దూరిన రైతులను పక్కకు తప్పించి వరుసలో ఉన్న వారికి టోకెన్లు ఇప్పించాల్సి వచ్చింది. ఇదేవిధంగా సమస్య కొనసాగితే రానున్న కాలంలో కూడా ఈ సమస్య ఉండబోతున్న నమ్మకం రైతులకు కలగడం లేదని సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. మండల రైతులకు అవసరమైన యూరియాను తెప్పించి సమస్య తీర్చాలని రైతులు మరోసారి ప్రభుత్వాన్ని కోరారు.

## అక్రమ నిర్మాణాలపై అధికారుల అలసత్వం

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని ప్రధాన గ్రామమైన మల్కాపూర్ శివారులో నేషనల్ హైవే పక్కనే ఉన్న గ్రామపంచాయతీ పార్కు స్థలాన్ని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మించడం స్థానికుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పార్కు స్థలం ప్రభుత్వ ఆస్తి అని బోర్డు పెట్టినా కబ్జాదారులు నిర్మించిన ప్రహరీ మాత్రం యధాతధంగా కొనసాగుతుండటం అధికారుల అలసత్వాన్ని సూచిస్తోంది.

మల్కాపూర్ ఎక్స్ రోడ్ నుండి మల్లేపల్లి రోడ్డుకు ఇరువైపులా అనుమతులకు మించి అనేక భవనాలు నిర్మించబడ్డాయి. నివాస అనుమతులు తీసుకుని వాణిజ్య కార్యకలాపాలు నడుపుతున్నారు. పంచాయతీ నిబంధనల ప్రకారం జి ప్లస్ 2 వరకు మాత్రమే నిర్మాణాలకు అనుమతి ఉంటే, 400 స్క్వేర్ యార్డ్స్ పైగా ఉంటే డిటిసిపి అనుమతులు తప్పనిసరి. అయితే ఇప్పుడు ఈ ప్రాంతం హెచ్ఎండిఏ పరిధిలోకి వెళ్లిపోవడంతో నిర్మాణదారులు మరింతగా అనుమతులను తుంగలో తొక్కుతున్నారు.

అధికారులు కొంతమందికి నోటీసులు జారీ చేసినా వాటిని పట్టించుకోకుండా పనులు కొనసాగుతుండటంపై స్థానికులు మండిపడుతున్నారు. “పెద్దలకు ఒకలా పేదలకు మరోలా నిబంధనలు ఉంటాయా?” అని ప్రశ్నిస్తున్నారు. గతంలో పత్రికల్లో కథనాలు వచ్చినా, జిల్లా అధికారుల వరకు ఫిర్యాదులు చేసినా, చర్యలు నామమాత్రంగానే పరిమితమయ్యాయి. జిల్లా అధికారులను తక్షణమే స్పందించి, మల్కాపూర్ శివారులో జరుగుతున్న ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై సమగ్ర తనిఖీలు జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడా పోటీలు ప్రారంభించిన ఎంఈవో

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడా పోటీలు మంగళవారం సెయింట్ మేరీ పాఠశాలలో మండల విద్యాధికారి శంకర్ ప్రారంభించారు. ఎంఈవో మాట్లాడుతూ అండర్ 14, 17, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం నిజాముద్దీన్ ప్రధానోపాధ్యాయులు రాబర్ట్ పీఈటీలు పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేట నుండి కాశ్మీర్ వరకు సైకిల్ యాత్ర

**పెద్ద శంకరంపేట. మేజర్ న్యూస్**



పెద్ద శంకరంపేట నుండి కాశ్మీర్ లోని అమ్మవారి దర్శనం కోసం పెద్ద శంకరంపేటకు చెందిన రామ్ చందర్ మంగళవారం పేట రామాలయం నుండి సైకిల్ యాత్ర పై బయలుదేరాడు.. రాజస్థాన్ రాష్ట్రంలోని ఇన్ గ్లాంజ్ దేవి అమ్మవారికి ఇకనుండి తీసుకెళ్లిన త్రిశూలాన్ని సమర్పించినట్లు ఆయన వివరించారు.. అనంతరం కాశ్మీర్ లో పలు దేవాలయాలను సందర్శించినట్లు పేర్కొన్నారు.. గతంలో సైతం రామచందర్ అయోధ్యకు సైకిల్ పై యాత్ర చేపట్టాడు.. పెద్ద శంకరంపేట నుండి కాశ్మీర్ వరకు సైకిల్ యాత్ర చేపట్టిన రామచందర్ ను పేట రామాలయం వద్ద పలువురు అతని సన్మానించడంతో యాత్ర ప్రారంభించారు.. గ్రామ పెద్దలు గంగారెడ్డి.. వీరప్ప సత్యం. మహేష్ రాము తదితరులు అతన్ని సన్మానించారు..

# నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**



పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు జీవిత గమన నైపుణ్యాలను అందిపుచ్చుకోలని బంగారుతల్లి కార్యక్రమ ట్రైనర్ సంతోష్ కుమార్ అన్నారు. మంగళవారం పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బంగారుతల్లి కార్యక్రమంపై వివరించారు. సమయపాలన, జీవన నైపుణ్యాలు, వృత్తిలో రాణించడం, విద్యా నైపుణ్యాలను ఎలా పెంపొందించుకోవాలో తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా ఏ ఏ కార్యక్రమాలు అందిస్తున్న సదుపాయాలు, జీవితంలో విజయాన్ని సాధించే మార్గాలను సూచించారు. సమావేశంలో చురుకుగా మాట్లాడిన పలువురు విద్యార్థినులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ డి.వెంకటేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బురదగా మారిన ప్లే గ్రౌండ్

## చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న పాఠశాల సిబ్బంది

**కౌడిపల్లి మేజర్ న్యూస్:**

వరుసగా కురుస్తున్న వర్షాలకు నీరు నిల్వ ఉండడంతో కౌడిపల్లి ఉన్నత పాఠశాల ప్లే గ్రౌండ్ బురదగా తయారైంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అన్ని పాఠశాలలకు ఆదర్శంగా ఉండాల్సిన అవసరం ఉంది. కానీ అందుకు విరుద్ధంగా తయారైంది. పాఠశాలలో విద్యార్థులు తిరగడానికి కూడా ఇబ్బంది పడుతుండడంతో పాటునిత్యం ఆడుకోవలసిన విద్యార్థులకు ప్లే గ్రౌండ్ బురదతో ఇబ్బందిగా తయారైంది. కనీసం పాఠశాల సిబ్బంది పట్టించుకోక చూసి చూడనట్లు గా వ్యవహరించడం గమనార్హం మారింది. ఇప్పటికైనా పాఠశాల సిబ్బంది చొరవ తీసుకుని మొరం వేయించి చదును చేసి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.



# రైతులకు సరిపడా యూరియాను అందజేయాలి

## బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరప్ప,జిల్లా యువత కార్యదర్శి భాస్కర్ డిమాండ్



**టేక్మల్. సూర్య మేజర్ న్యూస్.**

మండలంలో రైతులకు సరిపడా యూరియాను అందచేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టేక్మల్ జయశంకర్ సార్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ద్వేషించి బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప టీఆర్ఎస్ పార్టీ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు లేకుండా పోవడంతో యూరియా కొరత వల్ల రైతులు చాలా ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు రైతులు రోజు ఎరువుల దుకాణాల ముందు పడి కాపులు కాల్వచేస్తుంది వర్షాలు సమృద్ధిగా పడడంతో రైతులందరికీ యూరియా అవసరపడుతుంది కావున రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయడం ప్రభుత్వాన్ని కోరుతున్నాము అదేవిధంగా యూరియాకు అదనంగా పొటాష్ కొంటేనే యూరియాను అందజేస్తామని అనడం సరికాదు రైతులపై ఇదొక ఆర్థిక భారం పడుతుంది. ఎరువుల దుకాణాల యజమానులు ఇలా చేస్తున్నారు అని అధికారులకు ప్రభుత్వానికి తెలియదా పొటాష్ తీసుకోవాలని ఒత్తిడి సరికాదు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కమ్మరి సిద్దయ్య మాజీ సర్పంచులు సాయిలు. సంగయ్య. నారాయణ. దుర్గేష్. భాసంత్ రావు. రమేష్ నాయక్ గోవింద్ చారి సాయిబాబా. బొబ్బిలి సుధాకర్. సుబేదార్ సురేష్. చిలకమర్రి దుర్గారెడ్డి యాదయ్య మహేందర్ రాఘవేందర్ రాజు నాయక్ సాయిబాబా ఈశ్వరప్ప దుర్గయ్య కిష్టయ్య యాదయ్య. మల్లేశం. సలావుద్దీన్ సత్యనారాయణ బాలకృష్ణ రజాక్. రాములు రమేష్ నాగయ్య సంజీవులు శ్రీనివాస్ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# అన్నదాన కార్యక్రమం

**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**



మెదక్ జిల్లా కౌడిపల్లిలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేశుడి మండపం వద్ద మంగళవారం రోజు మధ్యాహ్నం హనుమాన్ యూత్ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈఅన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గణనాథుడి వద్ద తీర్థ ప్రసాదాలు స్వీకరించి అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు గణేష్, మహేష్, శివమణి, మణికిరణ్, నవీన్, చిన్న, కార్తీక్, విహాస్, లోకేష్, అనిల్, చందు,తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండప నిర్వాహకులు పోలీసు సూచనలు పాటించాలి

**రామాయంపేట మేజర్ న్యూస్ :**



వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిజాంపేట స్థానిక ఎస్సై రాజేష్ మండప నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత కొన్ని రోజుల కురిసిన భారీ వర్షాలకు చెరువుల కుంటలు నిండాయని నిమజ్జన సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. కరెంటు వైర్లపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

# ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

## ఓటు చోరీ అరికడదాం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం - ఎన్ ఎస్ యు ఐ నాయకుడు చార్ల ఆంజనేయులు

**నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్**

ఎన్ ఎస్ యు ఆధ్వర్యంలో మెదక్ జిల్లాలో సంతకాల సేకరణను చేపట్టడం జరిగిందని, ఎన్ ఎస్ యు ఐ నాయకులు చార్ల ఆంజనేయులు అన్నారు. శుక్రవారం నాడు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి ఆదేశాల మేరకు మెదక్ జిల్లాలో సంతకాల సేకరణను చేపట్టడం జరిగింది. దేశంలో కొంతమంది నాయకులు అధికార దాహంతో, అధికార అండతో ఈవీఎంలను ఆసరాగా చేసుకొని దొంగ ఓట్లతో గద్దెనెక్కుతున్నారు. గత బీహార్ ఎన్నికల్లో కమిషన్‌ను మేనేజ్ చేసి అక్రమంగా గెలవడం జరిగిన విషయం రాహుల్ గాంధీ గారు ఆధారాలతో బయటపెట్టారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే, ఓటు విలువను కాపాడాలంటే తప్పనిసరిగా ఈవీఎం విధానాన్ని రద్దు చేసి బ్యాలెట్ విధానాన్ని కొనసాగించాలిఅని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ మద్దతు ప్రకటించారు.



## బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు ఎమ్మెల్యే



నారాయణఖేడ్ నియోజకవర్గం మండలంలోని సత్యగామ అనంత సాగర్ మద్వార్ గ్రామలలో మంగళవారం రేషన్ షాపులలో నూతన రేషన్ కార్డు ఉచిత బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగుబలహీన వర్గాలకు రేషన్ కార్డులు అందజేసిన ఘనత కాంగ్రెస్ దేనిని పల్లెలకు ఇదిరమ్మ గృహాలు ఉచితంగా 200యూనిట్ కరెంట్ అక్కచెల్లమ్మలకు ఉచిత బస్సు సౌకర్యం మహిళామణులకు 500 కు సీలండర్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కుతుందని తెలిపిన నా,ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో డీలర్లు అందరు కలిసి శాలువాతో ఎమ్మెల్యే సంజీవరెడ్డి నీ సన్మానించరూ ఈ కార్యక్రమంలో వారి వెంట పిఎసిఎస్ చైర్మన్ అశోక్ రెడ్డి మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి రమేష్ చౌహన్ తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ పెంటన్న శివరాజ్ మోహన్ రెడ్డి మాజీ సర్పంచ్ హన్మంత్ అంజిరెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేష్ లోకేష్ రెడ్డి నాగిరెడ్డి శివారెడ్డి హనుమారెడ్డి వార్డు సభ్యులు కార్యకర్తలు అధికారులు రేషన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## టూరిజాం శాఖ అధికారులతో కలిసి కామలాపూర్ చెరువు సందర్శించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండలం కామలపూర్ గ్రామ చెరువు ను మంగళవారం సందర్శించిన రాష్ట్ర టూరిజం శాఖ అధికారులు ప్రభుత్వం ఆదేశాలతో టూరిజం అభివృద్ధికి అనుకూలంగా ఏరియా చూసినారు ఎమ్మెల్యే పలు సూచనలు అభిప్రాయలు అధికారుల సూచనలు తెలిపిన నా,ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల నేతలు ఎంపీపీ ఎంపీటీసీ లు వైస్ చేర్మెన్ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# కాళేశ్వరంప్రాజెక్టును ఖతం చేసేందుకు కాంగ్రెస్ పథకం



## ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారానికి నిరసనగా సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద నల్ల కండువాలు ధరించి రాస్తా రోకో, నిరసన ధర్నాచేపట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ రేవంత్ రెడ్డి డౌన్ డౌన్.. ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం దోపిడి రాజ్యం అంటూ రోడ్ల పై కదం తొక్కారు.పోలీసులు నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ శ్రేణులను, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను అదుపులోకి తీసుకున్నారు.. ధర్నాను భగ్నం చేశారు.. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతు పైశాచిక ఆనందం పొందడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పై కుట్ర చేస్తుంది అని అన్నారుకేసీఆర్ దృష్టి మళ్లించాలని ... కాంగ్రెస్ కుట్ర చేస్తుంది..తెలంగాణ నుంచి కేసీఆర్ దృష్టి మళ్లించడం రేవంత్ తరం కాదు కాళేశ్వరం ప్రాజెక్టు లో కుంగిన రెండు పిల్లర్ లను బాగు చేస్తే కేసీఆర్ కు పేరు వస్తుందని .. తెలంగాణ సస్యశ్యామలం అవుతుందని కుట్రతో ప్రాజెక్టును బాగుచేయడం లేద గురుదక్షణ చెల్లించుకోవడానికి కాళేశ్వరం మూత పడాలని నీళ్లు అన్ని బనక చర్లకు వెళ్లాలని రేవంత్ కుట్ర చేస్తున్నాడని ప్రపంచంలోనే అతిపెద్ద కాళేశ్వరం ప్రాజెక్టును చూసి ఓర్వలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు, తప్పుడు ప్రచారం చేస్తుందని కాలేశ్వరం అనే వ్యవస్థను.. ఖతం చేసేందుకు కాంగ్రెస్ అవస్థ పడుతుందని కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని ఎవ్వరు సంతోషంగా లేరని కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పై తప్పుడు ప్రచారాలు మానుకొని పాలమీద దృష్టి పెట్టాలని అయన అన్నారు. కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ CDC చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ TNGOS రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, సీనియర్ నాయకులు హకీమ్, డా.శ్రీహరి, మందుల వరలక్ష్మి, చింత సాయినాథ్, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదం

### జిన్నారం మున్సిపల్ కమిషనర్ తిరుపతి - అట్టహాసంగా గిరిజన గురుకుల మైదానంలో ఎస్జిఎఫ్ క్రీడలు ప్రారంభం



**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపల్ సమీపంలోని గిరిజన గురుకుల పాఠశాల మైదానంలో 69వ ఎస్ జి ఎఫ్ క్రీడలను మున్సిపల్ కమిషనర్ తిరుపతి, ఇన్చార్జి ఎంఈఓ కుమారస్వామిలు మంగళవారం అటహాసంగా ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కమిషనర్ తిరుపతి మాట్లాడుతూ... చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు. మానసిక, శారీరక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ప్రభుత్వం క్రీడాభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. ఈ సందర్భంగా మొదటిరోజు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన అండర్ 14 అండర్ 17 విభాగంలో కోకో, కబడ్డీ, వాలీబాల్ పోటీలను పి టీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. మూడు రోజులపాటు క్రీడలు కొనసాగున్నాయి. కార్యక్రమంలో హెచ్ఎంలు విజయ్ కుమార్, మంగీలాల్, ప్రేమావతి, ఉపాధ్యాయులు మొగిలి మాల, పీ టి లు పవన్ రాజ్, ప్రభుత్వ ప్రైవేటు సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాస్తారోకో కార్యక్రమానికి తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

**జిన్నారం మేజర్ న్యూస్:**



రేవంత్ సర్కార్ కాలేశ్వరం ప్రాజెక్టును సిబిఐకి అప్పగించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బీఆర్ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్ చెరు జాతీయ రహదారిపై చేపట్టిన రాస్తారోకో కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ టిఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నల్ల బ్యాచ్ ధరించి రాస్తారోకోలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ... మచ్చలేని మనిషిగా కెసిఆర్ అని, రేవంత్ సర్కార్ కెసిఆర్ ను అప్రతిష్ట పాలు చేసేందుకే ప్రయత్నిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. రాస్తారోకోతో దాదాపు రెండు గంటల పాటు జాతీయ రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడల వలన క్రమశిక్షణ పెరుగుతుంది

## పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎ.మాణయ్య...



**అందోల్ మేజర్ న్యూస్:** క్రీడల వలన క్రమ శిక్షణతో పాటు మానసిక ఉల్లాసానికి దొహదపడతాయని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎ.మాణయ్య, మండల విద్యాధికారి బి.కృష్ణలు అన్నారు. మంగళవారం జోగిపేటలోని ఎన్టీఆర్ మైదానంలో మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా విచ్చేసి క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంచేందుకు ఈ క్రీడా పోటీలు దోహదపడతాయన్నారు. విద్యార్థులకు భవిష్యత్‌లు ఎస్జీఎఫ్ సర్టిఫికేట్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని వారన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితోనే క్రీడలు ఆడాలని, గెలుపు ఓటములు సహజమేనని వారు సూచించారు. క్రీడల వలన దేహదారుఢ్యం పెంపొందుతుందని, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు ఎస్.నరోత్తమ్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షులు మంజ్యానాయక్, జి.అనిల్‌కుమార్, జిల్లా పీఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు సుభాష్, రాష్ట్ర అసోసియేట్ వి.బి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాములు, హనుమంత్‌రాజ్, గ ంద్రశేఖర్, రాజాగౌడ్, రామకృష్ణ, కృష్ణలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులు పంపిణీ.

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండల కేంద్రంలో, రైతు వేదిక యందు ,తహసిల్దార్ చంద్రశేఖర్ ,ఆర్ ఐ రవి, గారల సమక్షంలో 272 మంది కి కొత్త కార్డులు పంపిణీ చేసినారు. మొత్తం మండలంలో 975 కుటుంబాల కార్డులు అప్రూవల్ అయినట్లు, 2091 మందికి లబ్ధి చేకూరనున్నట్లు ,తహసిల్దార్ చంద్రశేఖర్ తెలియజేసినారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ జోషి మాట్లాడుతూ ,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం, 975 కార్డులు 2091 మందికి లబ్ధి చేకూరడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు మాట్లాడుతూ, వట్టిపల్లి మండల అభివృద్ధిపై ఆరోగ్యశాఖ మంత్రి ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. 975 కార్డులకు గాను, నేడు 272 కార్డులు పంచినామని, మిగిలిన కార్డులు ప్రింట్ అయిన తర్వాత పంపుతామని అన్నారు. 975 కార్డులకు సన్న బియ్యం సరఫరా జరుగుతుందన్నారు. ఎవరు అపోహ పొందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్ ,ఆర్ ఐ రవి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ జోషి, ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు,శ్రీకాంత్ రెడ్డి, వెంకటరావు మొదలగు వారు పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించినా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలు కొనియాడారు. పేదల ఉచిత వైద్యం ఆరోగ్యశ్రీ ఫీజు రీయింబర్స్మెంట్ చేసిన ఘనత మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి గారిది అని నిరుపేదలకు రూపాయికి కిలో బియ్యం అందజేసిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారిది అని తెలిపారు ఆయన అడుగుజాడల్లో నడుస్తు పేదలకు ఉచిత రేషన్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేస్తూ ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు 200 యూనిట్ ఉచిత కరెంటును ఇచ్చిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వానికి అని తెలిపారు. పేదలకు ఏది చేసినా కూడా అది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపిన నా,ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ నాయకులు రమేష్ చౌహాన్ తాహెర్ అలీ నియోజకవర్గ ముఖ్య నేతలు కార్యకర్తలు మున్సిపాలిటీకి చెందిన కార్యకర్తలు తదితరులు

# ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీ చెందిన 5,6 వార్డ్ లలో గాల రేషన్ షాపులలో నూతన రేషన్ కార్డు ఉచిత బియ్యం పంపిణీ చేసినా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగుబలహీన వర్గాలకు రేషన్ కార్డులు అందజేసిన ఘనత కాంగ్రెస్ దేనిని తెలిపిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మున్సిపాలిటీ డీలర్లు అందరు కలిసి శాలువాతో ఎమ్మెల్యే సంజీవరెడ్డి నీ సన్మానించరూ ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ మునిసిపల్ వైస్ చేర్మెన్ దారం శంకర్ సెట్ నాయకులు రమేష్ చౌహాన్ తాహెర్ అలీ కౌన్సిలర్ లు వార్డు సభ్యులు కార్యకర్తలు రేషన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# పూజలందుకుంటున్న మట్టి గణనాథుడు

**అందోల్ మేజర్ న్యూస్**



పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి...మట్టి గణపతులను ప్రతిష్టించి పూజలు నిర్వహించాలంటూ గత కొన్నేండ్లుగా పర్యావరణ ప్రేమికులు ప్రచారాలు చేస్తూ, ప్రజల్లో అవగాహనను పెంచేందుకు తమవంతు పాత్రను పోషిస్తున్నారు. అయితే తాము కూడా కాలుష్య రహిత సమాజం కోసం తమవంతు సాకారాన్ని అందిస్తామంటూ కొందరు యువకులు ముందుకు వచ్చారు. అందోలు జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకు చెందిన శ్రీ రామ్ యూత్ సభ్యులు మేము సైతం అంటూ ముందడుగు వేశారు. వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మండపంలో మట్టి గణనాథుడిని ప్రతిష్టించాలని, నిర్ణయించుకొగా, ఆదే కాలనీకి చెందిన కాల్వ భానురెడ్డి అనే యువకుడు మట్టి గణపతికి అయ్యే ఖర్చును యూత్ సభ్యులకు అందజేశారు. దీంతో 9 ఫీట్ల ఎత్తు కలిగిన మట్టి గణపతిని ప్రతిష్టించారు. మాజీ కౌన్సిలర్లు రంగ సురేష్, ఎ.చిట్టిబాబు, నాని నాగరాజ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆకుల శంకర్, డీజీ.వెంకటేశంలతో పాటు వెల్ఫేర్ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తోడ్పాటునందించారు. ప్రతి రోజు మట్టి గణనాథుడికి అంగరంగ వైభవంగా పూజలను చేపడుతున్నారు. మట్టి గణపతిని ప్రతిష్టించి పూజించడంతో పలువురు అధికారులు, నాయకులు, పలువురు శ్రీరామ్ యూత్ సభ్యులను ప్రశంసిస్తున్నారు. రాబోవు రోజుల్లోనూ పెద్దల సహకారంతో మట్టి గణపతిని ప్రతిష్టిస్తామని యూత్ సభ్యులు చెబుతున్నారు.

# గ్రామపంచాయతీలో, వార్డుల వారిగా ఫైనల్ ఓటర్ లీస్టులు.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలోని 22 గ్రామపంచాయతీలలో, మంగళవారం ఉదయము 10:30,గం,,ని,,ల కు ,వార్డుల వారిగా ఫైనల్ ఓటర్ లిస్టులు గ్రామపంచాయతీ కార్యాలయంలో వేసినట్లు, ఎంపీడీవో అంజయ్య తెలియజేసినారు. ప్రతి గ్రామంలో ఓటర్లు గమనించగలరు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజయ్య తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్మరణీయం వైఎస్ఆర్ పథకాలు...



**అందోల్ మేజర్ న్యూస్:**
ప్రజల గుండెల్లో చెదరని ముద్రను వేసుకున్న గొప్ప నాయకుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఒక్కరేనని జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్ఆర్ వర్ధంతిని జోగిపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్దనున్న వైఎస్ఆర్ విగ్రహానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ అమర్ హై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ హయాంలోనే ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరిగాయాన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్లు ఎ.చిట్టిబాబు, రంగ సురేష్, పి. ప్రవీణ్ కుమార్, నాని నాగరాజ్, శరత్‌బాబు, రవిశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ డీజీ.వెంకటేశంలు మాట్లాడుతూ వైఎస్ఆర్ పాలనలోనే అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయని, ప్రస్తుతం ప్రభుత్వం కూడా ఆయన ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తుందన్నారు. రైతు రుణమాఫీ, ఉచిత కరెంట్, 108 అంబులెన్సు సేవలు, ఫీజు రియంబర్స్ మెంట్ వంటి ఇతరత్రా పథకాలు వైఎస్ఆర్ హయాంలో ప్రారంభమై, ప్రస్తుతం కూడా కొనసాగుతున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ డైరెక్టర్లు చిట్యాల మధు, తుడుం యాదయ్య, నాయకులు గుర్రం కృష్ణ, ఉల్వల సతీష్, శ్రీనివాస్, అనిల్, గౌహెర్ అలీ, రాజశేఖర్, తేజా గౌడ్, నందు, అబ్బాస్ అలీ, మురళీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరాసన కార్యక్రమం

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆదేశానుసారం కార్యకర్తలు నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టినారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కమిషన్లు అని సిబిఐ అని కాలయాపన చేస్తుందన్నారు కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా మంగళవారం నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా మరియు రస్తా రోకో కార్యక్రమం చేపట్టారుదం ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇది కెసిఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఇది జరుగుతున్నది.సిబిఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమే....నిన్నటిదాకా సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడు తెలంగాణా ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐ కి అప్పజెప్పడం వెంటనే ఉపసంహరించుకోవాలి.... లేదంటేమున్ముందు ధర్నా కార్యక్రమాలు ఇంకా ఉధృతం చేస్తామని బెదిరింపులు కేసులు మా పార్టీకి కొత్త కాదని అన్నారు ఒక వైపు రైతులు పంటలకు యూరియా లేక అల్లాడిపోతుంటే వారి గురించి పట్టించుకునే వారే కరువయ్యారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ వైస్ చైర్మన్ పరశురాం పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ మండల కాప్షన్ సభ్యులు నవాబ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ కౌన్సిలర్ విట్టల్, మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్, గోపాల్ మాజీ సర్పంచులు వెంకటేశం సిద్ధు, సురేష్ నాయకులు కొమ్ము శేఖర్, నర్సింలు, అబ్బు పటేల్ తదితరులు పాల్గొన్నారు

# గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

## మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి



**మేజర్ న్యూస్**
గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. భారీ వర్షాల కారణంగా తూప్రాన్ పెద్ద చెరువు నిండింది. మంగళవారం నుంచి వినాయకుని నిమజ్జనాలు ఉండడంతో మండలంలోని పాలుపురు శాఖల అధికారులు నిమజ్జన ఏర్పాట్లను తూప్రాన్ పెద్ద చెరువు కట్టపై పరిశీలించారు. నిమజ్జనాలకు ఎలాంటి ఆటంకాలు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. నిమజ్జనం కోసం వచ్చే వినాయక విగ్రహాలకు కరెంటు వైర్స్ తాగకుండా ఉండేందుకు పెద్ద సైజు కరెంటు పోల్ స్తంభాలను ఏర్పాటు చేశారు. నిమజ్జనానికి వచ్చే మండపం నిర్వాహకులు జాగ్రత్తలు పాటించి నిమజ్జనాలు పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ ఏఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఏఈ మధుసూదన్, రెవెన్యూ ఆర్ఐ ప్రేమ్ కుమార్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ దుర్గయ్య, శానిటేషన్ మన్నె భాస్కర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు,

# ఆశ్రి సొసైటీ సేవలు అభినందనీయం



**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారంలోని నిరుపేద కుటుంబాలకు ఆశ్రీ సొసైటీ ఆపన్న హస్తం అందించింది. మంగళవారం మున్సిపాలిటీలోని కేటీఆర్ కాలనీ సాయిబాబా ఆలయంలో సొసైటీ ఫౌండర్స్ తో కలిసి మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి 52వేల విలువచేసే నిత్యావసర సరుకులను 20 నిరుపేద కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ... పారిశ్రామికవాడలోని పేద కుటుంబాలకు ఆశ్రీ సొసైటీ తరపున అండగా నిలిచి ఆదుకోవడం అభినందనీయమన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఏటా తొమ్మిది రోజులపాటు సంస్థ తరపున సేవా కార్యక్రమాలను చేపడుతుండడం సాంప్రదాయంగా మారిందన్నారు. ఈ సందర్భంగా సంస్థ ఫౌండర్లను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో సొసైటీ ఫౌండర్స్ ప్రభూర్జారెడ్డి, రామ్ కిషోర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి మాజీ ఎంపీటీసీ యాదగిరి, మాజీ కౌన్సిలర్లు సాయికిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బీరప్ప యాదవ్, స్థానికులు పాల్గొన్నారు.

# శుద్ధికి నోచుకోని వాటర్ ట్యాంక్

**కొండాపూర్ మేజర్ న్యూస్**



గ్రామ యువకులు సమస్యపై చర్చిస్తే చర్చించిన వ్యక్తులపై గ్రామ పంచాయతీ కార్యదర్శి కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. మండల పరిధిలోని గంగారం గ్రామంలో ప్రజలకు త్రాగినీరు వాటర్ ట్యాంక్ ను గత నాలుగు సంవత్సరాలకు పైగా కడగడం లేదని అలాగే నూతన విద్యుత్ దీపాలను ఎన్ని అమర్చారు!అని వాటి సంఖ్య అడిగితే..ఆ గ్రామానికి చెందిన సద్దాం హుస్సేన్,చంద్రం, నవతెలంగాణ విలేకర్ అనిల్ కుమార్ అనే యువకులపై పోలీసులకు ఫిర్యాదు చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేది పోయి.. సమస్యలు పరిష్కరించమంటే కేసులు పెడుతున్నారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క పౌరునికి స్వేచ్ఛ హక్కు కలిగి ఉంటుంది.ఆ స్వేచ్ఛ హక్కును భంగం కలిగించే విధంగా పంచాయతీ కార్యదర్శి వ్యవహరిస్తున్నారని అన్నారు

# వైభవంగా వినాయకుడి శోభ యాత్ర

**వెల్దుర్తి మేజర్ న్యూస్..**





మండల కేంద్రమైన వెల్దుర్తిలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుని శోభయాత్ర మంగళవారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత ఏడు రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాథులు మంగళవారం గంగమ్మ వాడికి చేరుకున్నాయి. వినాయక చేతిలో పెట్టిన లడ్డువేలం 50 వేల రూపాయలతో దక్కించుకున్నారు. శివాజీ యూత్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ చౌరస్తా వద్ద రకరకాల విద్యుత్ దీపాలతో అలంకరించి , ఆటపాటలు తో నృత్యాలు చేస్తూ శోభయాత్ర వైభవంగా నిర్వహించారు. శివాజీ యూత్ ఆధ్వర్యంలో చేసిన కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తిశ్రద్ధలతో వెల్దుర్తి శివారులోని దేవతల చెరువులో నిమజ్జనం చేశారు.

# సామూహిక కుంకుమార్చనలు

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**
పెద్ద శంకరంపేట పట్టణంలోని మాధవ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు.. బ్రాహ్మణులచే వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి పీఠం ఎదుట కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# గంగమ్మ ఒడి కి గణపయ్య



**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**
నవరాత్రి ఉత్సవాలలో భాగంగావినాయక చవితి పండుగను పురస్కారించుకొని గణపతి మండపాలను ఏర్పాటు చేశారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పూజలందుకున్న గణనాథునికి భక్తులు ఎంతో భక్తీ శ్రద్ధలతో జరుపుకున్నారు. మంగళవారం మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామంలో ఆట పాటలు, చిన్నారులు నృత్యాలు చేస్తూ అందరిని ఆకట్టుకున్నాయి. భక్తులు ఎంతో భక్తీ శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహిళలు కోలాహాటం, చిన్నారుల ఆట పాటలతో ఘనంగా జరుపుకున్నారు. గణపయ్యకు గ్రామంలో ప్రధాన వీధుల గుండా అడుగడుగునా భక్తులు నీరాజనాలు పలుకుతూ గణపతి బొప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ గణపయ్య నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలలో పూజలందుకున్న గణనాథునికి భక్తులు ఉండ్రాలు, నైవేద్యం, పంచభక్ష పరమన్నంతో గణపయ్యకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ బలి యూత్, మహాకాళి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కవిత సస్పెన్షన్‌తో పార్టీకి నష్టం లేదు

**ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



**కంది మేజర్ న్యూస్.**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేసిన విషయంపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పందించారు. మంగళవారం సంగారెడ్డిలోని క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన ఆయన, “కవిత సస్పెన్షన్ వల్ల పార్టీకి ఎలాంటి నష్టం జరగదు” అన్నారు.“పార్టీ గీత దాటితే ఎవరు అయినా సరే చర్యలు తప్పవు. కవిత విషయంలోనూ అదే జరిగింది. అధినేత కేసీఆర్ స్పష్టంగా ప్రకటించారు. క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన వారిని ఎంతటి స్థాయిలో ఉన్నా పార్టీ సహించదు” అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## వట్టిపల్లి మండలం ,బిజిలి పూర్ గ్రామ శివారులో, ( గంజాయి మొక్కల పట్టివేత)

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**
వట్టిపల్లి మండలంలోని బిజిలి పూర్ గ్రామ శివారులో వట్పల్లి ఎస్సై లవ కుమార్, సిబ్బంది, ఎంఆర్ఓ చంద్రశేఖర్ ,అగ్రికల్చర్ ఆఫీసర్, పంచాయతీ సెక్రెటరీలతో కలసి ,నమ్మదగిన సమాచారంతో గంజాయి మొక్కలను పరిశీలించినారు. గట్టు మీది రాములు అనే రైతు ,పత్తి చేనులో నడి మధ్యన గంజాయి మొక్కలు నాటినారు .పొలం నిండా పరిశీలించగా 6 మొక్కలు లభించినట్లు ఎస్సై లవ కుమార్ తెలిపినారు .కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎవరైనా గంజాయి గానీ, ఇతర మాదకద్రవ్యాలు గానీ ,ప్రభుత్వ చట్ట విరుద్ధమైన పంటలు ,పనులు చేసినట్లయితే ,చట్టరీత్యా చర్యలు తప్పవు అన్నారు .గంజాయి పండించిన రైతు ,కటకటాల పాలవడమే కాక, ప్రభుత్వం ద్వారా వచ్చే రైతు భరోసా ,ఇతర సబ్సిడీలు ఆపివేయబడతాయి అన్నారు .ఈ పరిశీలనలో మండల రెవెన్యూ అధికారులు, ఎస్సై లవ కుమార్, పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# వినాయకుని ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలి

**-సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**
**-గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**
విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణపయ్యకు నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ... గణేష్ ని ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. సంగారెడ్డి జిల్లాలోనే నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. నాయి బ్రాహ్మణులకు ఎలాంటి సమస్య వచ్చినా అండగా నేనుంటానని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, కంది మాజీ జెడ్పిటిసి కొండల్ రెడ్డి, మాజీ టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు నాగభూషణం, పట్టణ గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయ, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, కమిటీ సభ్యులు పెంటయ్య, గోపాల్, సంగన్న, రాజు, పాండు, శేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లును స్వాగతిస్తూ కాంగ్రెస్ సంబరాలు



**జిన్నారం మేజర్ న్యూస్:**
జిన్నారం మున్సిపల్ కేంద్రంలో బీసీ రిజర్వేషన్ బిల్లును స్వాగతిస్తూ కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో కార్యకర్తలు స్వీట్లు పంచిపెట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 42 %శాతం బీసీ రిజర్వేషన్ సాధ్యమైందని, ఇది సామాజిక న్యాయానికి నిదర్శనమని వారు అన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి దినోత్సవ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, నరేందర్, తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు

**జిన్నారం మేజర్ న్యూస్:**
జిన్నారం మున్సిపల్ శివారులోని నమాజ్ గడ్డ సమీపంలో ఎస్సై హనుమంతు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హనుమంతు మాట్లాడుతూ... ఈ తనిఖీలు రోడ్డు భద్రతను కాపాడేందుకు, నిబంధనల ఉల్లంఘనలను గుర్తించేందుకు చేపడుతున్నామన్నారు. వాహన దారులకు సరైన పత్రాలు ఉన్నాయా, హెల్మెట్ , సీటుబెల్ట్ ధరించారా అనే విషయాలు ఈ తనిఖీల్లో పరిశీలించామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలకు వాహనదారులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే

**నిజాంపేట మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ జంబికుంట గ్రామంలో మంగళవారం నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్న ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపీడీవో సంగ్రామ్ ఎమ్మార్వో నాగజ్యోతి మండల పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్ మాజీ ఎంపిటిసి కృష్ణ సీనియర్ నాయకులు రాధా కిషన్ సీనియర్ నాయకులు కార్యకర్తలు రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## ఎల్ఓసి చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గ మండలంలోని మద్వార్ తాండకు చెందిన తుకారాం నాయక్ ఆసుపత్రి వైద్య ఖర్చులకు 1,50,000(ఒక లక్ష యాభై వేల) రూపాయల ఎల్ఓసి చెక్కును మంగళవారం లబ్ధిదారులకు అందజేసిన నా,ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో



వారి వెంట మాజీ సర్పంచ్ రాజు నాయక్ మున్యా నాయక్, మాజీ ఎంపీ టీసీ శంకర్ నాయ క్ సొసైటీ డైరెక్టర్ జయరాం మారుతి, శంకర్ పాల్గొన్నారు

## అవినీతి పరులకు పాలాభిషేకం

# చేయడం సిగ్గు చేటు...

## దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**తొగుట...**

నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డ్యాం ల ద్వారానే నీరు రావడం జరుగుతుందని,దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, అన్నారు మండల కేంద్రామైన తొగుట స్థానిక గెస్ట్ హౌస్ లో విలేకురుల సమావేశంలో ఆయన మాట్లాడు తు అవినీతిపరులైన హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, క్షీరాభిషేకం చేయడం సిగ్గుచేటుగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎల్లంపల్లి రిజర్వాయర్ నుండి ప్రాణహిత చేవెళ్లలకు పనులు నిర్వహించిన్న సమయం లో దుబ్బక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,సోని కంపెనీల ద్వారా కాంట్రాక్టర్ పనులు చేసి వేల కోట్లు సంపాదించి నిజం కాదని ప్రశ్నించారు.ఎల్లంపల్లి రిజర్వాయర్ నుండి సొరంగం ద్వారా పనులతో పాటు కాలువల నిర్మాణానికి కొత్త ప్రభాకర్ రెడ్డి కాంట్రాక్టర్ గా ఉన్నది గుర్తు చేసుకోవాల న్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రారంభించిన టన్నెల ద్వారానే నేడు మల్లన్న సాగర్ రిజర్వాయర్లకి నీరు విడుదలవుతుందని అన్నారు. తోటపల్లి రిజర్వాయర్ ను కావేరి సీడ్స్ భూముల కోసం నిర్వీర్యం చేసింది మాజీ మంత్రి హరీష్ రావే సిద్ధిపేట రూలర్ మండలం . తడకపల్లి రిజర్వాయర్ గా ఉన్న రిజర్వాయర్ను కమిషన్లకు ఆశపడి మల్లన్న సాగర్ రిజర్వాయర్ గా ఏర్పాటు చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ నాయకులు రైతులను యూరియా విషయంలో తప్పుదోవ పట్టిస్తూ రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. యూరియాను అందించేది కేంద్ర ప్రభుత్వమని తెలుసుకొని తెలుసుకొని మాట్లాడలన్నారు,అంతరం పార్టీ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు,దుబ్బక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు,ఈ కార్యక్రమంలో దుబ్బక ఆత్మకమిటీ చైర్మన్ గాందారి నరేందర్ రెడ్డి,దుబ్బాక కో ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి,మాజీ సర్పంచ్ సిలువేరి రాంరెడ్డి,కుంభం బాల్ రెడ్డి,పాగల కొండల్ రెడ్డి,నాయకులు మహిపాల్ రెడ్డి,భూపాల్ రెడ్డి,బెజ్జనమైన అనిల్.నిరంజన్ రెడ్డి,

## భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రులు

**కొల్చారం మేజర్ న్యూస్.....**



మెదక్ జిల్లా కొల్చారం మండలం లో భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులు జరుపుకుంటున్నారు భక్తులకు నాయకుడు వివిధ రూపాల్లో దర్శనమిస్తూ పూజలందుకుంటున్న గణనాథులు గణేష్ మండపాలు అందంగా అలంకరించి భక్తులు తమ శక్తి మీద వినాయకుని పూజలో పాల్గొ ని తమ పాపాలు తొలగించి చల్లగా చూడాలని వేడుకుంటున్నారు మండల కేంద్రమైన కొల్చారం గ్రామం లోని శివాలయం లోగోల వినాయకుని ప్రత్యేక పూజ లు చేసిన ముత్యం రాజేశ్వరి రఘు గుప్తా చేత కోలాచల శ్రీనివాస శర్మ వేద మంత్రాలతో వినాయకుని పూజించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు అదేవిధంగా కొల్చారం బస్ స్టాప్ సమీపంలో గల బాల గణేష్ వద్ద పాంద్ర శ్రవణ్ వినాయకుని ప్రత్యేక పూజలు చేసి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అన్నదాన వితరణలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాంద్ర కుటుంబ సభ్యులు వెంకటేశం రాము అఖిల్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో వనమాల అనిల్ కుమార్ పలాట శివ గౌడ్ కొల్చారం గ్రామ సెక్రెటరీ అంజయ్య రామకృష్ణ గౌడ్ అశోక్ గౌడ్ వడ్ల శివకుమార్ వనమాల శ్రీధర్ మ్యాదరి సత్యనారాయణ రేగళ్ల ప్రేమ్ కుమార్ వడ్డే రాజు వంశీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జెండా ఆవిష్కరణ....



**మద్దూరు/మేజర్ న్యూస్....**

మద్దూర్ మండల కేంద్రంలోని విద్యుత్ కేంద్రంలో మంగళవారం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నూతన జెండావిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు సింగిరెడ్డి చంద్రారెడ్డి హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ కార్మికుల సమస్యల కోసం హక్కుల కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటమది, సిఐటియు జిల్లా అధ్యక్షులు గోపాలస్వామి, సిద్దిపేట జిల్లా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు అశోక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, యూ ఈ ఈ యు జిల్లా నాయకులు జిన్నా, ఎన్ పి డీసీఎల్ నక్కల భగవాన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం మండలస్థాయి క్రీడా పోటీలను స్థానిక ఎస్ఐ రాజేష్, ఎంఈఓ యాదగిరి ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు.ఈ క్రీడా పోటీల్లో ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలకు సంబంధించి ఆరో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారని ఇందులో గెలుపొందిన వారు జిల్లా క్రీడా పోటీలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాపర్ వైర్ చోరీ....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి దానిలోని కాపర్ వైర్ చోరీకి గురైన సంఘటన మద్దూరు మండలంలోని సలాకాపూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పెడతల ఎల్లారెడ్డి అను రైతు వ్యవసాయ బావి వద్ద ఏర్పాటుచేసిన 25 కె.వి సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్ ను గుర్తు తెలియని దుండగులు పగలగొట్టి దానిలోని కాపర్ వైర్ ను దొంగిలి ంచినట్లు తెలిపారు. సుమారు కాపర్ వైర్ విలువ 20వేల వరకు ఉంటుందని తెలిపారు. ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న నిందితులను అధికారులు గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకొని దొంగతనాలను నివారించాలని గ్రామస్తులు రైతులు కోరుతున్నారు.

## వేతనాల కోసం టీచర్ల విజ్ఞప్తి

**మేజర్ న్యూస్, నంగునూరు:-**



నంగునూరు మండలం అక్కెనపల్లి మోడల్ స్కూల్లో పనిచేస్తున్న గెస్ట్ టీచర్లకు గత నాలుగు నెలలుగా జీతాలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే ఇప్పించాలని కోరుతూ ప్రిన్సిపల్ జానయ్యకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. గత నాలుగు నెలలుగా వేతనాలు లేకపోవడంతో కుటుంబం గడపడం కష్టంగా మారిందని తెలిపారు. ప్రతిరోజు ఇంటి దగ్గర నుంచి పాఠశాలకు వెళ్లాలంటే ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. గెస్ట్ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వేతనాలు అందేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గెస్ట్ టీచర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం టియుడబ్ల్యూజే ఐజేయు మెదక్ జిల్లా ఆధ్యక్షులు శంకర్ దయాళ్ చారి ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిజాంపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అజ్గర్, ఉపాధ్యక్షులుగా నవీన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జీడి. చంద్రకాంత్ గౌడ్,కోశాధికారి బండారి సిద్ధ రాములు, సహాయ కార్యదర్శిలుగా బాలరాజ్,శ్రీకాంత్, సలహాదారులుగా భైరవరెడ్డి, భరత్ రెడ్డి, ఎన్నుకున్నారు. రానున్న రోజుల్లో జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు..

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి,వర్ధంతి వేడుకలు

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,ఆధ్వర్యంలో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి,16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొప్ప రాజకీయవేత్త వైయస్ రాజశేఖర్ రెడ్డి, రైతులకు ఉచిత కరెంటు,ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ వంటి పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొమ్మట బాబు,వై వెంకటేశం,జిట్టి మారుతి,రవి నాయక్,అంజిరెడ్డి,స్వామి గౌడ్,మహేందర్ రెడ్డి,బొమ్మెన శ్రీనివాస్,లింగస్వామి,అబ్దుల్ పాషా,తదితరులు ఉన్నారు.



## ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం తనిఖీ

**మేజర్ న్యూస్, నంగునూరు:-**



నంగునూరులోని ఆగ్రోస్ రైతు కేంద్రంలో మంగళవారం నంగునూరు తహశీల్దార్ సరిత, రాజగోపాల్ పేట ఎస్సై టి వివేక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియా స్టాకు వివరాలను పరిశీలించారు. యూరియా స్టాక్ వచ్చిన వెంటనే త్వరితగతిన రైతులకు పంపిణీ చేయాలని చెప్పారు. యూరియా పంపిణీ సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్....**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడలు రెండవ రోజు ఉత్సాహంగా జరుగుతున్నాయి.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు, క్రీడల్లో పాల్గొని మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరిక ధారుధ్యనికి దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక శారీరక దృఢత్వాన్ని పెంచుతాయి....

**మద్దూరు/మేజర్ న్యూస్....**

మద్దూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ వరదరాజు ఆధ్వర్యంలో ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మద్దూర్ తహసిల్దార్ ఏజి రహీం, ఎంపీడీవో రామ్మోహన్, లు ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక దృఢత్వాన్ని పెంచుతాయని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. క్రీడల్లో గెలుపు ఓటమి లు సహజమని ఎవరు నిరాశ చెందకుండా పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ శర్మ, ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి ఇంతియాజ్, కార్యక్రమాన్ని నిర్వాహకులు చంద్రబాను, ఉపాధ్యాయులు మల్లేశం, ప్రశాంత్, రఘుపతి రెడ్డి, లక్ష్మి నరసయ్య, ఎండి రఫత్, కొండయ్య, స్రవంతి, క్రీడాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు నిరసనగా

# బీఆర్ఎస్ రాస్తారోకో



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం సిఫార్సు చేయడాన్ని నిరసిస్తూ సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మంగళవారం ఆందోళనకు దిగారు. నంగునూరు మండలంలోని పాలమాకుల వద్ద సిద్ధిపేట హన్మకొండ రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేట%–%హన్మకొండ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాగుల సారయ్య జాప శ్రీకాంత రెడ్డి, దువ్వల మల్లయ్య, వేముల వెంకటరెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, కోల రమేశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, బద్దిపడగ కిష్టారెడ్డి, కూతురు రాజిరెడ్డి లు మాట్లాడుతూ ప్రతిపక్షాలను అణచి వేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. కేసీఆర్, హరీశ్ రావుపై తప్పుడు కేసులు ప్రజాస్వామ్య విలువలకు ప్రమాదమని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రానికి వరప్రదాయని అని వివరించారు. ఈ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కమాల్ షరీఫ్, ఐలయ్య, వేణు చక్రవర్తి మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ యువజన నాయకులు,విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్....**

గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయని రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి నాయకులు కొప్పునూరు వీరేశం డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరుల సమావేశంలో బిజెపి నాయకుడు కొప్పునూరు వీరేశం మాట్లాడుతూ భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను అంచనా వేసి రైతులను వెంటనే ఆదుకోవాలని ఎకరాకు 30 వేల చొప్పున రైతులకు నష్ట పరిహారం అందజేసి ఆదుకోవాలని తెలిపారు.అలాగే వర్షాలకు కూలిపోయిన ఇళ్లను అంచనా వేసి బాధితులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## యూరియా కోసం తిప్పలు

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్......**



యూరియా కష్టాలు ఇప్పట్లో తీరే విధంగా కనబడలేదు.ఒక లేదా రెండు బస్తా కోసం రైతులు పొద్దంతా పడిగాపులు కాయాల్సి వస్తుంది.ఎగిలి వారక

## ఘనంగా డా" వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు....



**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూరు మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షులు మేక మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ మాజీ ప్రధాన కార్యదర్శి మారెళ్ళ భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కామిమిడి రమేష్ రెడ్డి, చేర్యాల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తాజ్ మహమ్మద్, మండల ఉపాధ్యక్షులు ముస్త్యాల మనోహర్, మద్దూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎఫ్ఎం షౌకత్ఖాలి, మండల సీనియర్ నాయకులు బొడికే భీమయ్య, బూరుగు శంకర్, ముంతాజ్, జీడి కంటి సురేష్, నీరటి కిషోర్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కల్వకుంట్ల కవిత సస్పెన్షన్ సబబే...

### దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..

**దుబ్బాక మేజర్ న్యూస్:**

పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న కల్వకుంట కవితను బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెన్షన్ చేస్తూ కేసీఆర్ తీసుకున్న నిర్ణయం పట్ల దుబ్బాక ఎమ్మెల్యే జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి మద్దతు ప్రకటించారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొన్నారని తర్వాతి కాలంలో కూడా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తట్టుకుని నిలబడతారని ఆయన పేర్కొన్నారు.కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా అది బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజలకు మేలు చేకూరే విధంగా ఉంటుందన్నారు.ఎంత మంది పార్టీకి ద్రోహం చేసినా తెలంగాణ ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న బి ఆర్ ఎస్ పార్టీకి డోఖా ఉండదని ఆయన తెలిపారు. పార్టీలో ఎవరు ఇబ్బందులకు గురిచేసినా వారి పై క్రమశిక్షణ చర్యల విషయంలో ఇహ పర బేధాలుండవని కవిత విషయంలో కెసిఆర్ మరోసారి నిరూపించారన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి.. మాజీ మంత్రివర్యుల వర్ధంతి

# సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

## దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్..



**దుబ్బాక మేజర్ న్యూస్:**
అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి16వ వర్ధంతి మాజీ మంత్రివర్యులు స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరించినటువంటి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ రాష్ట్రానికి ఎనలేని సేవ చేశారని తెలిపారు. ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. ఆనాడు రాజశేఖర్ రెడ్డి ఆలోచన విధానమే ప్రాణహిత చేవెళ్ల అని దానిని కేసీఆర్ పేరు ఊరు మార్చి కాళేశ్వరం ప్రాజెక్టుగా నిర్మాణం చేసి కెసిఆర్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రివర్యులు స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి దుబ్బాక నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన ఘనత ముత్యం రెడ్డి కి దక్కుతుందని తెలిపారు. రైతుల కోసం కూడ వెల్లి వాగు పైన చెక్ డ్యామ్లు నిర్మాణం సబ్ స్టేషన్లు మార్కెట్ గోదాములు నిర్మించిన ఘనత ముత్యం రెడ్డి కి దక్కుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని రహదారుల నిర్మాణం మోడల్ స్కూల్స్, మోడల్ బస్ స్టేషన్లు బస్ డిపో ఏర్పాటు చేసి దుబ్బాక ను అన్ని రంగాలలో ముందు ఉంచిన మహా నాయకుడు ముత్యం రెడ్డి ని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్ మాజీ సర్పంచులు పోతారం అనసూయ ప్రతాప్ పూజారి నారాయణ పెరిక మధు మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్ ఫిషర్మెన్ మండల అధ్యక్షులు అన్నబోయిన చంద్రశేఖర్ జిల్లా రైతు విభాగం నాయకులు నరసింహారెడ్డి దుబ్బాక సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ గాజుల రమేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు షేర్ పల్లి స్వామి ఎర్రోళ్ల సప్న బాలరాజు కూడా వెల్లి డైరెక్టర్ పుద్దోజి ప్రభాకర్ చారి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్ బాత్తే వెంకటేశం దయాకర్ రెడ్డి కడవెరుగు రమేష్ కడవెరుగు జగన్ బిక్షపతి గౌడ్ కడవెరుగు బాలకిషన్ జీడిపల్లి రమేష్ మధుగని వెంకటి మాస్టి స్వామి పోతారం రాజు మిద్దె ఎల్లా గౌడ్ దుబ్బరాజు రెడ్డి బాల నర్సు రాజమల్లు జంగి బిక్షపతి తిప్పన బోయిన స్వామి తిప్పన బోయిన పున్నవ్వ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చెరుకు ముత్యంరెడ్డి వర్ధంతి

**చేగుంట :మేజర్ న్యూస్ :**
కీర్తిశేషులు దుబ్బాక మాజీ ఎమ్మెల్యే చెరుకు ముత్యం రెడ్డి ఆరవ వర్ధంతి చేగుంటలో మంగళవారం ఘనంగా జరిగింది. చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేగుంట గాంధీ చౌరస్తాలో ఏర్పాటుచేసిన ముఖ్యం రెడ్డి చిత్రపటానికి శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మండల కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత చెరుకు ముత్యంరెడ్డి దేనని అన్నారు. ప్రత్యేకంగా చేగుంట మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని,ముఖ్యంగా చేగుంటను అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ముందు నిలిపారని పేర్కొన్నారు. చేగుంటలో జూనియర్ కళాశాల, పాలిటెక్నిక్, గిరిజన బాలికల స్పోర్ట్స్ పాఠశాలను,ఆదర్శ పాఠశాలను, పేదలకు ఇళ్ల స్థలాలను పట్టాల పంపిణీ,రైతులకు కరెంటు ఇబ్బందులు కలగకుండా భారీ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారని అన్నారు. ముత్యం రెడ్డికి ముందు కానీ తర్వాత వచ్చిన వారు కానీ ఎవరు కూడా చేగుంటకు చేసిందేమీ లేదని పేర్కొన్నారు. దుబ్బాక ప్రజల మనసులలో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక నేతగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మస్తుల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజనకు ప్రవీణ్ కుమార్, మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆవుల గోపాల్ రెడ్డి,వెంగళరావు, అయిత పరంజ్యోతి,విజయ రెడ్డి, కాశ బోయిన భాస్కర్, రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ సిబ్బందిపై అనుచిత ప్రవర్తన....

## వ్యక్తిపై కేసు నమోదు...

**దుబ్బాక మేజర్ న్యూస్:**



ఇంటి కొలతలు తీసుకునేందుకు వెళ్లిన మునిసిపల్ కమిషనర్ సిబ్బందిపై అనుచితంగా ప్రవర్తించి విధులకు ఆటంకపరిచిన ఆర్ఎంపి వైద్యునిపై కేసు నమోదు అయిన ఘటన దుబ్బాక పట్టణంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. నెల రోజుల క్రితం పట్టణంలోని 14వ వార్డులో మర్గల రత్నాకర్ అనే ఆర్ఎంపి వైద్యుడికి చెందిన నూతన ఇంటికి సంబంధించి ఇంటి కొలతలు తీసుకునేందుకు మునిసిపల్ సిబ్బంది రెండుసార్లు అక్కడికి వెళ్ళగా ఇంటి యజమాని రత్నాకర్ వారిని దూషిస్తూ ఇంటి కొలతలు తీసుకోకుండా అడ్డుపడి అక్కడి నుంచి పంపించేశాడు. దీనితో మూడు రోజుల క్రితం మునిసిపల్ కమిషనర్ రమేష్ కుమార్ తన సిబ్బందితో కలిసి స్వయంగా కొలతలు తీసుకునేందుకు వెళ్లగా మరోసారి కమిషనర్ తో అనుచిత వాక్యాలు చేస్తూ దురుసుగా ప్రవర్తించాడు. దీనితో మంగళవారం దుబ్బాక మునిసిపల్ కమిషనర్ రమేష్ కుమార్ ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఆర్ఎంపి వైద్యుడు రత్నాకర్ పై ఫిర్యాదు చేయగా దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మాణాలు జరిపినా మునిసిపల్ సిబ్బంది విధులకు ఆటంకపరిచినా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం...

**దుబ్బాక మేజర్ న్యూస్:**



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులు దూరమవుతాయని ఇళ్ల మధ్య పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని పుర కమిషనర్ కే.రమేష్ కుమార్ అన్నారు. మంగళవారం దుబ్బాక పురపాలికలోని చెల్లాపూర్ మూడవ వార్డులో డ్రైడే ఫ్రైడేలో భాగంగా చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో నీటిని తొలగించి బ్లీచింగ్ పౌడర్ ఆయిల్ బాల్స్ ని సిబ్బందితో వేయించారు. అనంతరం పట్టణంలోని కస్తూరిబా బాలికల పాఠశాల మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ చేపట్టిన పారిశుద్ధ్య పనులను దోమల నివారణకు చేపట్టిన ఫాగింగ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలికలో ప్రజలంతా చెత్తను తడి పొడి చెత్తగా వేరుచేసి చెత్త సేకరణ వాహనాలకు అందించాలని బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని సూచించారు. ఆయన తో వార్డు అధికారులు మెప్మా ఆర్పిలు అంగన్వాడీ ఆశా సిబ్బంది పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి, పొన్న కాలనీ లో అమ్మవారి దేవాలయంలోని వినాయక మండపంలో మంగళవారం కాలనీ మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అలాగే రాత్రి అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చంద్రకాంత్ అడ్వకేట్ మరియు విశ్వనాథ్ కాలనీ పెద్దలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అసంపూర్తిగా బస్తీ దవాఖాన పనులు

### సంజీవనగర్‌లో ప్రజల ఆవేదన



**సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్.**

సంగారెడ్డి పట్టణంలోని సంజీవనగర్‌లో నిర్మిస్తున్న బస్తీ దవాఖాన భవనం పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. రెండు సంవత్సరాల క్రితం రూ. 10 లక్షల వ్యయంతో పనులు ప్రారంభించినా, ఇంకా పూర్తి కాలేదు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత ఆరు నెలలుగా పనులు పూర్తిగా ఆగిపోయాయని, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. "ప్రభుత్వం పేదల కోసం ప్రారంభించిన బస్తీ దవాఖాన ఇలా ఆగిపోవడం దురదృష్టకరం. వెంటనే చర్యలు తీసుకుని పనులను పూర్తి చేయాలి" అని వారు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ బీసీల పక్షపాతి : తోపాజీ

**సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్.**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ బీసీల పక్షానే నిలిచిందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్ స్పష్టం చేశారు. మంగళవారం సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ "కాంగ్రెస్ పార్టీ బీసీలకు నిజమైన న్యాయం చేసే ఏకైక రాజకీయ శక్తి. బడుగు, బలహీన వర్గాలు రాజకీయంగా ఎదగాలని, ప్రజాప్రతినిధులుగా ముందుకు రావాలని కాంగ్రెస్ ఎల్లప్పుడూ కృషి చేసింది" అని పేర్కొన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో బీసీలు స్థానిక సంస్థలలో పెద్ద ఎత్తున నాయకత్వం సాధించే అవకాశం లభిస్తోందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో బీసీలను మరింత బలపరచడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటుందని తోపాజీ వెల్లడించారు. "తెలంగాణలో బీసీలకు న్యాయం చేయగలిగేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే. ఇతర పార్టీలు ఇచ్చిన హామీలు కేవలం కాగితాలపైనే మిగిలిపోతాయి. కానీ కాంగ్రెస్ మాత్రమే వాటిని అమలు చేస్తుంది" అని ఆయన అన్నారు.



# పాలన మీద చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం

### యూరియా అందివ్వలేని అసమర్థ ప్రభుత్వం

### మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్



**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలనపై చిత్తశుద్ధి లేదని రాజకీయ కక్షలకే తప్ప పాలన మీద సోయి లేదని తెలంగాణకే తలమానికమైన కాలేశ్వరం ప్రాజెక్టు పైన సిబిఐ విచారణ రాజకీయ కక్షలోనే భాగం అని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్, దుయ్యబట్టారు మంగళవారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని జాతీయ ప్రాధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రామా గౌడ్ మాట్లాడుతూఅమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టకుండా రాజకీయ కక్షలపై దృష్టి సారిస్తుందన్నారు. బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసి సాధించిన తెలంగాణను బంగారు తెలంగాణ గా మార్చిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ అన్నారు. తెలంగాణ సస్యశ్యామలం కోసం అహర్నిశలు వెచ్చించి కాలేశ్వరం ప్రాజెక్టును కట్టిస్తే నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీర్ణించుకోలేక అసత్య ప్రచారాలను లేవదీసి సిబిఐ విచారణ జరిపించడం సిగ్గుచేటు అన్నారు. కనీసం రైతులకు యూరియా అందియలేని స్థితిలో కాంగ్రెస్ అసమర్ధ పాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షలను వదిలి ప్రజాపాలనపై దృష్టి సారించాలని అన్నారు. కాంగ్రెస్ తాటాకు చప్పులకు భయపడే ప్రసక్తి లేదని ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ తగిన జవాబు చెప్తామని ఆయన హెచ్చరించారు. టిఆర్ఎస్ పార్టీ పై అసత్య ఆరోపణలు మాని ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రోజుకో నాటకం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిలుముల దుర్గారెడ్డి, అల్మాయిపేట ఎల్లం, బాన్సువాడ మహిపాల్ రెడ్డి, నాయకులు రాజు నాయక్,కౌడిపల్లి గ్రామ అధ్యక్షుడు బీసా పురుషోత్తం, యూత్ అధ్యక్షుడు మంగళపర్తి సందీప్ ఉపాధ్యక్షుడు సంగప్ప కొండల్ రెడ్డి,సత్తయ్య,కుత్బోద్దీన్, మాణిక్యా రెడ్డి,లక్ష్మణ్, ఆంజనేయులు, ప్రతాప్ గౌడ్,రవి సాగర్,మల్లేష్, అనిల్, యాదుల్,శ్రీనివాస్, వెంకయ్య, వివిధ గ్రామాల నుండి భారీగా తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు కర్రె ప్రకాష్ మృతి...

**చేగుంట ::మేజర్ న్యూస్::**



మండల కేంద్రమైన చేగుంట గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కర్రె ప్రకాష్ మంగళవారం మధ్యాహ్నం కన్నుమూశారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ప్రకాష్ ను చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. మంగళవారం ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించి మృతి చెందారు. అనేక సంవత్సరాల పాటు ఆయన ఆంధ్రజ్యోతి రిపోర్టర్గా చేగుంట డేట్ లైన్ పై పనిచేశారు. ప్రస్తుతం ఆయన దిశ డిజిటల్ దినపత్రిక రిపోర్టర్ గా పనిచేస్తున్నారు. ప్రకాష్ కు భార్య పుష్పలత ఇద్దరు కుమారులు విక్కీ,సాకేత్,కుమార్తె వైష్ణవి ఉన్నారు. ప్రకాష్ మృతి పట్ల జర్నలిస్టులు తీవ్ర సంతాపాన్ని తెలిపారు. టి యు డబ్ల్యూ జె రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ,సీనియర్ జర్నలిస్టు బాలేశ్వరరావు, మెదక్ జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి,జర్నలిస్టు నాయకులు శ్రీనివాస్ శర్మ,సంతోష్ కుమార్, నాగరాజు,మిన్పూర్ శ్రీనివాస్, కంది శ్రీనివాస్ రెడ్డి, బొక్క అశోక్ తదితరులు సంతాపాన్ని తెలిపారు.ం

## గణేషుడికి ప్రత్యేక పూజలు

**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

మెదక్ జిల్లా కౌడిపల్లిలో గ్రంథాలయం వద్ద నిర్మించిన గల్లీకా గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేశుడి మండపం వద్దకి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. యూత్ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈఅన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గణనాథుడి వద్ద తీర్థ ప్రసాదాలు స్వీకరించి అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలి

**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్:**




విద్యార్థులందరూ ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని కొమ్మురి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.కొమ్మురి చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు మండలంలోని కంకోల్, పోల్కంపల్లి, గొర్రెగట్టు, పిల్లోడి, బోడ్షెట్ పల్లి తదితర పాఠశాలల విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ బుక్స్, ఐడి కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు సంతోషమ్మ, శ్రీనివాస్ దంపతులు మాట్లాడుతూ... కొమ్మురి చారిటబుల్ ట్రస్ట ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని, అందుకు విద్య అభివృద్ధికి తమ ట్రస్టు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు వారు తెలిపారు. అలాగే పిల్లల విద్యాభివృద్ధి పట్ల నిబద్ధతతో ముందడుగు వేసిన ఈ సేవా కార్యక్రమం, విద్యార్థులకు ఉత్సాహాన్ని నింపడమే కాకుండా సమాజంలో సేవా దృక్పథాన్ని ప్రతిబింబిస్తోందని వారు తెలిపారు.

## 28 వ వార్డ్ లో రోడ్డు మరమ్మత్తులు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి లోని 28వ వార్డులో భారీ వర్షాల కారణంగా బురదమయమైన రోడ్డు మరమ్మత్తు పనులు మంగళవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. వర్షాకాలం వస్తే తమ కాలనీలో రోడ్లన్నీ చిత్తడిగా మారి వాహనాల రాకపోకలకు తీవ్రంగా ఇబ్బంది కలుగుతుందని అది నివారించేందుకు వార్డులో తన వంతు సహాయంగా రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టామని వెంకటేష్ గౌడ్ తెలిపారు ప్రభుత్వం సహాయం చేస్తే తమ వార్డు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలి





## ఎస్ఎఫ్ఐ డిమాండ్

**సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న ?8,158 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం గవర్నమెంట్ ఐటీఐ కాలేజ్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం కలెక్టరేట్ ఎదుట మానవహారం చేపట్టారు."స్కాలర్‌షిప్ బిక్ష కాదు మా హక్కు" అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు.ఎస్ఎఫ్ఐ నేతల వ్యాఖ్యలు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్, కార్యదర్శి టీ. రాజేష్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు 2004లో ప్రారంభమైన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం, తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా కొనసాగిందని గుర్తు చేశారు.బీఆర్ఎస్ పాలనలో వేల కోట్ల బకాయిలు వదిలి, విద్యార్థులను ఇబ్బందుల్లోకి నెట్టిందని విమర్శించారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అన్ని బకాయిలు తీర్చేస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చినా, 20 నెలలు గడిచినా ఒక్క పైసా కూడా విద్యార్థుల ఖాతాల్లో జమ కాలేదని ఆరోపించారు."విద్యార్థులు బకాయిలు అడిగితే ఆర్థిక పరిస్థితి బాగాలేదని ప్రభుత్వం చెబుతోంది. అయితే మంత్రులు, ఎమ్మెల్యేలకు జీతాలు ఆలస్యం లేకుండా ఎలా వస్తున్నాయి?" అని ప్రశ్నించారు."ఫీజులు విడుదల చేయకపోతే, జిల్లాల మంత్రులను అడ్డుకుంటాం" అని హెచ్చరించారు.

విద్యార్థుల ఆవేదన

ప్రభుత్వ బకాయిల కారణంగా ప్రైవేట్ కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నాయి.పరీక్షలకు హాజరు కావడానికే అడ్డంకులు ఎదురవుతున్నాయి.రాష్ట్ర, కేంద్ర విశ్వవిద్యాలయాల్లో కూడా పేద విద్యార్థులు చదువులు మధ్యలోనే మానుకోవాల్సి వస్తోంది.ర్యాలీలో పాల్గొన్నవారు




## సంగారెడ్డిలో బస్తీ బాట కార్యక్రమం

**సంగారెడ్డి కలెక్టరేట్ మెజర్ న్యూస్.**

సంగారెడ్డి పట్టణంలోని టౌన్ మంగళవారం ట్రాన్స్‌కో అధికారులు బస్తీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పలు కాలనీలలో పర్యటించి, ప్రజలతో నేరుగా మాట్లాడారు.వారి వద్ద నుంచి విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకొని, పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఏఈ స్వామి మాట్లాడుతూ"ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే బస్తీ బాట కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## రికార్డు ధర పలికిన బొల్లారం వినాయక నగర్ ఉత్సవ్ కమిటీ గణేష్ లడ్డు

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పరిధిలోని వినాయక నగర్ ఉత్సవ్ కమిటీ గణేష్ లడ్డు ఏకంగా 1,40,400 రూపాయల తో రికార్డు ధర పలికింది. మంగళవారం వినాయక నగర్ ఉత్సవ్ కమిటీ వాసుల ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమం తో పాటు గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా జరిగిన వేలంపాటలో బొల్లారం మున్సిపల్ ప్రముఖ వ్యాపారవేత్త కొత్వాల్ కృష్ణారెడ్డి తనయుడు కొత్వాల్ అనికేత్ రెడ్డి గణేష్ లడ్డూను రికార్డు ధర 1,40,400 రూపాయలతో సొంతం చేసుకున్నారు. లడ్డును దక్కించుకోవడం పట్ల అనికేత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.గణనాధుని కృపాకటాక్షాలు ఉన్నందునే లడ్డూను సొంతం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వినాయక నగర్ గణేష్ ఉత్సవ్ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించి లడ్డును అందజేశారు. అనంతరం నిమజ్జన శోభాయాత్రలో డీజే స్టెప్పులతో నృత్యాలు చేస్తూ...కాలనీ సమీపంలోని కుంటలో గణేష్ నిమజ్జన క్రతువు దిగ్విజయంగా పూర్తి చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు, నాయుడు, చిన్నారులు,మహిళలు పాల్గొన్నారు.

## బస్సు డ్రైవర్లకు సెల్‌ఫోన్ రహిత విధులు

**సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్.**

ప్రయాణికుల భద్రత దృష్ట్యా బస్సు డ్రైవర్లకు సెల్‌ఫోన్ వినియోగం నిషేధం విధించారు. సెప్టెంబర్ 1 నుండి సంగారెడ్డి ఆర్టీసీ డిపోలో ఈ నిబంధన అమల్లోకి వచ్చింది.రీజియన్ పరిధిలో సంగారెడ్డి డిపోను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు డిపో మేనేజర్ ఉపేందర్ తెలిపారు.ప్రస్తుతం డిపోలో 94 బస్సులు ఉండగా, 160 మంది డ్రైవర్లు పనిచేస్తున్నారు. వీరిలో 95 మంది రోజువారీగా డ్యూటీలు నిర్వహిస్తున్నారని మేనేజర్ వివరించారు.

